క్లుప్తంగా

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి



మహబూబాబాద్ రూరల్: శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి, పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారుల సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. పదవి విరమణ పొందిన ఆర్ఎస్సై టి.బుచ్చిరాములును మంగళవారం ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డీఎస్పీ విజయప్రతాప్, ఆర్ఐలు అనిల్ కుమార్, భాస్కర్, సోములు, సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవాగుణం కలిగి ఉండాలి

మహబూబాబాద్ రూరల్: సేవాగుణం కలిగి ఉండటం ఓ అదృష్టంగా భావించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది కోసం ఓల్టాస్ వాటర్ కూలర్‌ను బహూకరించిన వాటర్ కూలర్‌ను ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డాక్టర్ బి.నెహ్రూనాయక్, డాక్టర్ ఎస్.సురేష్, డాక్టర్ వైదేహి, వైద్యులు చంద్రశేఖర్, రూప్ లాల్, ప్రమోద్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ విజయప్రతాప్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ కష్టం ఫలించింది..



కేసముద్రం: కష్టసుఖాల్లో తోడుండాల్సిన ఇంటిపెద్దదిక్కైన తండ్రి మృతి చెందాడు. అప్పటి నుంచి ఇంటి బాధ్యతలను తల్లి మోస్తూ, కూలీపనులకు వెళ్తూ ఇద్దరు కొడుకులను చదివిస్తూ వచ్చింది. అమ్మ పడిన కష్టాన్ని చూస్తూ, ఎంతోశ్రద్ధతో చదివిన కుమారుడు శివకుమార్ పది ఫలితాల్లో 10/10 పాయింట్లు సాధించాడు. ఈ సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధినీ హైస్కూల్‌లో చదివిన శివకుమార్ తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

గెలుపునకు కృషి చేయాలి



బయ్యారం: రాష్ట్రంలో కాంగ్రెస్ చెబుతున్న మోసపూరిత మాటలను ప్రజలకు వివరించి పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేయాలని పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. బయ్యారంలోని కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, వైస్ ఎంపీపీ గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

రూ.1.08 లక్షల నగదు పట్టివేత



మహబూబాబాద్ రూరల్: పార్లమెంట్ ఎన్నికల తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆధారం లేని రూ.1.08 లక్షల నగదును పట్టుకున్నామని మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపికారెడ్డి తెలిపారు. మండలంలోని ఆమనగల్‌లో తనిఖీలు చేస్తుండగా మండలంలోని చోక్లా తండాకు చెందిన గుగులోత్ జ్యోతి స్థానిక కెనరా బ్యాంకు నుంచి రూ.1.08 లక్షల నగదు డ్రా చేసుకుని వస్తుండగా విచారించామన్నారు. ఆమె వద్ద డబ్బుకు సంబంధించి ఎలాంటి ఆధారం లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించామని ఎస్సై పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ ఏఎస్సై సూరయ్య, పీసీ బాలరాజు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్: డీపీఈఓ బి.కిరణ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండలంలోని వీరారం తండా, అమనగల్, పెద్దతండా, గుండాలగడ్డ తండా సోమ్లా తండాలలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 78లీటర్ల నాటు సారాయి, 90కిలోల బెల్లం, 20కిలోల పటిక స్వాధీనం చేసుకుని, 2,300 లీటర్ల పులియపెట్టిన బెల్లం పానకం ధ్వంసం చేశారు. మాలోతు రోజా, భూక్య రమేష్, తండ ఉపేంద్ర, సునావత్ శ్రీనివాస్, ఇస్లావత్ మిరాలిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నీరజరెడ్డి, బిక్షపతి, ఎస్సైలు మౌనిక, కిరీటి పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల హవా

పలువురి అభినందన



గణేష్(10/10) సాయి(10/10) వి.లక్ష్మి(10/10) పి.కీర్తన(10/10) సుప్రియ(10/10) శృతి(10/10)



అంజలి(10/10) ఏ.శరణ్య(10/10) హేమంత్(9.9) షేక్ అఫ్రీన్(9.8) సాయి(9.8) సుమంత్(9.7)



వెంకటేష్ (9.7) హర్షిత(9.7) శృతి(9.7) లవకిషోర్(9.5) సౌమ్య (9.5) అశ్రిత (9.5)



నవ్య(9.2) శరణ్య(9.2) కావ్యశ్రీ(9.0) పూజిత(8.8)

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. వి.లక్ష్మి, పి.కీర్తన, కె.శ్రేయ, టి.నందిని, సీహెచ్. కృష్ణకౌశిక్‌లు 10/10జీపీఏ సాధించారు. ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థి మణికంఠ 8.7 సాధించారు. ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్ విద్యార్థులు శ్రీవిద్య, సిరి, కార్తీక్, రాజేష్, సందీప్‌లు 10/10 సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు.

కురవి: సీరోలు, కురవి మండలంలోని వివిధ గ్రామాల్లోని జెడ్పీ హైస్కూల్స్, మోడల్, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 12 స్కూల్స్‌లో నాలుగు స్కూల్స్ నేరడ, బలపాల, కొత్తూరు(సీ), చింతపల్లి వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. నేరడ మోడల్ స్కూల్‌లో విద్యార్థిని షేక్ అఫ్రీన్(9.8), నేరడ హైస్కూల్‌లో కొయ్యల అశ్రిత(9.5), మోద్గులగూడెం స్కూల్ విద్యార్థి టి.నితిన్(9.5జీపీఏ) సాధించారు.

కొత్తగూడ: ఎదుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కూస నవ్య 9.2, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల గాంధీనగర్‌కు చెందిన జాటోతు కీర్తన 9.2 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల గాంధీనగర్, కస్తూర్బా గురుకుల పాఠశాల పోలారం, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సాదిరెడ్డిపల్లి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

నెల్లికుదురు: మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలకు 4 పాఠశాలలు మండల కేంద్రంలోని ప్రభుత్వ హెచ్ఎస్, కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ చిన్నముప్పారం, రాజులకొత్తపల్లి వందశాతం ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గుగులోతు వెంకటేష్ 9.7జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. బొల్లం సౌమ్య, ఎండి సమీనా 9.5 జీపీఏ సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పెద్దవంగర: మండంలోని కేజీబీవీ, వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల చెందిన అచ్చ చరణ్ సాయి 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. లవకిషోర్ 9.5, చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఎండి రజాక్, వండ్లకొండ నందిని, సీహెచ్ శ్రావణి 9.3 జీపీఏ సాధించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.

మరిపెడ: మరిపెడ మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులయ్యారు. మోడల్ స్కూల్‌లో 98 మంది విద్యార్థులుండగా అందరూ పాసయ్యారు. భూక్య అఖిల్ 9.8, జాటోతు రాజశేఖర్ 9.8, బానోతు వల్లి 9.7, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 28 మందికి అందరూ పాసయ్యారు. జి.అంకిత 8.8, రాజేశ్వరి 8.5, భావన 8.3 జీపీఏలు సాధించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మొత్తం 78 మంది విద్యార్థులకు గాను 77 మంది ఉత్తీర్ణత పొందగా, అందులో బొనగిరి సుమంత్ (9.7), లాబోతు శివకుమార్(9.2), ప్రజాప్రతి సతీష్, వీరసరం అభిలాష్ (9.0) గ్రేడ్ సాధించారు.



కేసముద్రం: (10/10) సాధించిన మేఘనను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

గార్ల: మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని పూనెం పూజిత 8.8 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది. నిర్మలా హైస్కూల్‌కు చెందిన కాలా తమన్నజైన్ 9.8, విశ్వశాంతి హైస్కూల్‌కు చెందిన హర్షిత 9.7 జీపీఏ సాధించారు. మండలంలోని మద్దివంచ, పుల్లూరు, పెద్దకిష్టాపురం, కొత్తపోచారం హైస్కూళ్లలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పూల్‌చంద్ తెలిపారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల మహాత్మజ్యోతిరావు పూలే బాలుర గురుకులంలో 73 మంది రాయగా 73 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల నుంచి జశ్వంత్ 9.7, దీపిక 9.5, చరణ్‌సాయి 9.5 సాధించారు. ఎంజేపీ పాఠశాల నుంచి బాణోత్ గణేష్ 10/10, దసరోజ్‌సాయి 10/10 జీపీఏ సాధించి సత్తాచాటారు.

తొర్రూరు: సంక్షేమ బాలికల గురుకులం విద్యార్థిని సీహెచ్. హర్షిత 9.7, మైనార్టీ గురుకులం విద్యార్థిని బి. రుషిక 9.7 జీపీఏ సాధించారు. టి.సాయిప్రియ 9.5, సంక్షేమ పి. రమ్య 9.5 జీపీఏ సాధించారు. తొర్రూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి అక్షిత్, నిషాల్, చెర్లపాలెం పాఠశాల విద్యార్థి ధర్మారపు నందిన్, గుర్తూరు మోడల్ స్కూల్ విద్యార్థి బి. సుమంత్‌లు 9.2 జీపీఏ సాధించారు.

మరిపెడ రూరల్: ఎల్లంపేట 49 విద్యార్థులకు గాను 49 మంది పాసై వందశాతం ఫలితాలు సాధించారు. గుండెపుడి-46 మందికి 43 మంది పాసయ్యారు. చిల్లంచర్ల-13 మందికి 9 మంది విద్యార్థులు పాసయ్యారు. వీరారం-15 మందికి 10 మంది పాసయ్యారు. తానంచర్ల-9 మందికి 5 విద్యార్థులు పాసయ్యారు.

గూడూరు: మహాత్మా జ్యోతిబా పూలే ట్రైబల్ బీసీ వెల్ఫేర్ గురుకులానికి చెందిన ఇద్దరు బాలికలు సుప్రియ, శృతి 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. దామరవంచ గురుకులానికి చెందిన ధారావత్ గుణశేఖర్‌కు 9.8 జీపీఏ వచ్చాయి.

బయ్యారం: మండలంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన ఇర్ప కావ్యశ్రీ 9జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలవగా, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వై.నక్షత్ర 8.8 జీపీఏ సాధించి ద్వితీయస్థానం సాధించారు.

కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలోని గురుకుల గిరిజన బాలికల పాఠశాలకు చెందిన కుందనపల్లి అంజలి అనే విద్యార్థిని 10/10, ఇనుగుర్తి మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలకు చెందిన కొనుకటి మేఘన 10/10 పాయింట్లు సాధించారు. వివేకవర్ధిని హైస్కూల్‌కి చెందిన వేద వ్యాస శ్రీకర్, కంది శివకుమార్, కాసు యామిని అనే ముగ్గురు విద్యార్థులు మంగళవారం వెలువడిన పది ఫలితాల్లో 10/10 పాయింట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన కంచనపల్లి శృతి పది ఫలితాల్లో 9.7 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచింది. చిన్నగూడూరు, జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షయ్ కుమార్, జశ్వంతి, రాజేష్, నందు, దివ్య, కస్తూర్బా విద్యార్థినులు అర్చన, పావని 9.5 జీపీఏ సాధించారు.

డోర్నకల్: డోర్నకల్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఏ.శరణ్య 10 జీపీఏ, అఫియా 9.3 జీపీఏ సాధించారు. తొడేళ్లగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో శృతి, అక్షిత 9.2 జీపీఏ సాధించారు. మోడల్ స్కూల్‌లో కృష్ణవేణి, భూక్యా హేమంత్ 9.8 జీపీఏ సాధించారు. పెరుమాళ్లసంకీస జెడ్పీహెచ్ఎస్‌లో సానియా 9.2 జీపీఏ సాధించింది.

గంగారం: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం సుజాత తెలిపారు. ఎస్.శరణ్య 9.2 సాధించి మండల టాపర్‌గా నిలిచారు.

ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయం



కేసముద్రం: మహముద్‌పట్నంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం: ప్రజల సంక్షేమ కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంగళవారం మండలంలోని మహముద్‌పట్నం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే వృథా అయినట్లేనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన మాజీ ఉపసర్పంచ్‌లు కాసోసు రాజేంద్రాచారి, ఎలిజాల యాకన్న, పెరుమాండ్ల హనుమంతరావు, ఉపేంద్రాచారి, వర్ధమాన కిరణ్, బోగ శంకర్‌లకు ఎమ్మెల్యే మురళీనాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదే విధంగా మండల కేంద్రంలో కొత్తూరు నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపు యాకుబ్, బండారు వెంకన్న పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రచారం చేశారు. బలరాంనాయక్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం పెద్దముప్పారం ఎంపీటీసీ పద్మ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టునాయక్, ఎంపీటీసీలు యాకన్న, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

‘డబ్బులు ఇవ్వలేదని ఇంటికి తాళం వేశారు’

మరిపెడ రూరల్: చిట్టి డబ్బులు ఇవ్వలేదని ఇద్దరు యువకులు హల్‌చల్ చేస్తూ కుటుంబ సభ్యులను ఇంట్లో నుంచి గెంటివేసి ఇంటికి తాళం వేశారు. ఈ ఘటన మండలంలోని వీరారం గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్తలతండాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు.. బొత్తలతండాకు చెందిన శ్రీనివాస్ కిరాణషాపు నడుపుకుంటున్నాడు. శ్రీనివాస్ తండాకు చెందిన గుగులోతు దేవేందర్ వద్ద చిట్టి కడుతున్నాడు. దేవేందర్ కిరాణం షాపులో ఖాతా పెట్టాడు. ఈ క్రమంలో డబ్బుల విషయంలో వీరి మధ్య ఇటీవల గొడవ చోటుచేసుకుంది. పెద్ద మనుషుల ఒప్పందలంలో గుగులోతు దేవేందర్‌కు రూ.14,500 ఇవ్వతేలాడు. అయినప్పటికీ మరో పది వేలు రావాలంటూ దేవేందర్, అతని బామ్మర్ది అయిన ధర్మసోత్ మహేందర్ ఇద్దరు కలిసి శ్రీనివాస్‌పై దాడి చేశారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఇంట్లో నుంచి వెళ్లగొట్టి షటర్ వేసి తాళం చేవితోపాటు ద్విచక్ర వాహనాన్ని దౌర్జన్యంగా తీసుకెళ్లారు. దేవేందర్, మహేందర్‌లపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపాడు.

మండుటెండలో చేపల వేట..



వేలుబెల్లి పెద్ద చెరువులో చేపలు పడుతున్న ప్రజలు

కొత్తగూడ: కాకతీయుల కాలంలో నిర్మించిన వేలుబెల్లి పెద్ద చెరువులో మండుటెండను సైతం లెక్కచేయకుండా పలు గ్రామాల ప్రజలు మంగళవారం చేపల వేటకు దిగారు. చెరువులో నీరు తగ్గడంతో వేలుబెల్లి, చెరువుముందుతండా, బోటిమీదితండా, పోలారం గ్రామాలకు చెందిన ప్రజలు ఒక్కసారిగా చెరువులో దిగి చేపలు పట్టుకున్నారు. వారివారి కుటుంబాలకు సరిపడా చేపలు పట్టుకెళ్లారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

పెద్దవంగర: గ్రామ దేవతల ఒడిలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు రెడ్డికుంట తండాలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోతు నెహ్రూ నాయక్, పెదగాని సోమయ్య, ముద్దసాని సురేష్, ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు

గార్ల: విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ మంగమ్మ అన్నారు. గార్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈఓగా 4 ఏళ్ల పనిచేసి మంగళవారం పదవీ విరమణ పొందిన కర్రు కుమారస్వామిని ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, డీటీ తహసీల్దార్ సుధాకర్, యూడీసీ రాజేష్ పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్య తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సంఘాల నాయకులు

మహబూబాబాద్ అర్బన్: వేసవిలో సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు లోకేష్, సూర్యప్రకాష్, దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు నిరసన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 45డిగ్రీలకు పైగా ఎండలు మండుతుంటే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఏమిటన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంకటేష్, వికాస్, సింహాద్రి, రాకేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొత్తగూడ: మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం గూడూరు సీఐ బాబూరావు పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఎస్సై దిలీప్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ప్రయాణికుల కోసం పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.

డీలర్ల సంఘం మండల అధ్యక్షుడి మృతి

కురవి: కురవికి చెందిన రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పెనుగొండ వీరభద్ర ప్రసాదరావు (80) మంగళవారం మృతి చెందాడు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కరుణాకర్, జిల్లా అధ్యక్షుడు కుంభం యాదగిరి, కోశాధికారి ముంయాకయ్య, నాయకులు వెంకన్న, జిన్నారపు రాంచందర్‌రావు, శంకర్‌రావు నివాళులర్పించారు.

కవితను గెలిపించాలి

కురవి: మానుకోట పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం సీరోలు, కురవి మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. చింతపల్లి నుంచి రేకుల తండా(కె) వరకు ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తోటలాలయ్య, పిచ్చిరెడ్డి, నర్సయ్య, నరహరి పాల్గొన్నారు.

ఉత్తరాదిలో బీజేపీకి ఎదురుగాలి

నెల్లికుదురు: ఉత్తరాది రాష్ట్రాలల్లో బీజేపీకీ ఎదురుగాలి వీస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి అన్నారు. మండలంలోని శ్రీరామగిరి, మధనతుర్తి, మునిగలవీడు, నెల్లికుదురు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను చేతిగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంగళవారం ఉపాధి హామీ కూలీల వద్ద, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మహబూబాబాద్: ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్ జెండర్లకు ఓటు, ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌జెండర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ వరలక్ష్మి, డిప్యూటీ సీఈఓ నర్మద, తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణను గెలిపించాలి

గార్ల: మహబూబాబాద్ పార్లమెంట్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తుకు ఓటేసి గెలిపించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం, అంజనాపురం, చంద్రగిరి గ్రామాల్లోని ఉపాధి పని ప్రదేశాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, రవి, లింగన్న పాల్గొన్నారు.

పాముకాటుతో రైతుకు అస్వస్థత

డోర్నకల్: మండలంలోని కస్నాతండా గ్రామపంచాయతీ పరిధిలోని గన్యాతండాకు చెందిన బానోత్ ఇస్రా వ్యవసాయ బావి వద్ద మోటార్ పెట్టి వస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో ఖమ్మం తరలించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

గంగారం: మండలంలోని బావురుగొండ గ్రామానికి చెందిన ముడిగ భిక్షపతి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా ఎస్సై రవికుమార్ మంగళవారం బాధితుడికి అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కేసముద్రం: ఇనుగుర్తి మండలం కోమటిపల్లి శివారు బావోజీతండాకు చెందిన సపావట్ రవి తన భార్యతో కలిసి బైక్‌పై మానుకోట నుంచి కల్వల వైపునకు వస్తున్నాడు. ఇదే క్రమంలో కేసముద్రం నుంచి మానుకోట వైపుకు టాటాఏస్ వాహనం వెళ్తుండగా, వెంకట్రాంతండా సమీపంలో ఢీకొన్నాయి. దీంతో రవి తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రున్ని 108లో మానుకోట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన మిడుతపల్లి వెంకటయ్య మంగళవారం బైక్‌పై మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళ్తుండగా బీరిశెట్టిగూడెం గ్రామంలో తొర్రూరు నుంచి మరిపెడకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. వెంకటయ్యకు గాయాలు కాగా తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సన్మానం

డోర్నకల్: డోర్నకల్ పీహెచ్‌సీలో హెల్త్ సూపర్‌వైజర్‌గా కిన్నెర వెంకన్న నిత్యం ప్రజల మధ్య విధులు నిర్వహించి గుర్తింపు పొందారని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ కిన్నెర వెంకన్న పదవీ విరమణ సందర్భంగా మంగళవారం పీహెచ్‌సీలో వెంకన్న, దుర్గాబాయి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ మురళీధర్, ప్రోగ్రామ్ అధికారులు సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్ రావు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాధ్విజ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



కురవి: మండలంలోని నేరడ శివారు చీమ్లా తండా గ్రామంలో మూడ్ జీన(101) అనే శతాధిక వృద్ధురాలు మంగళవారం మృతి చెందింది.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ: విద్యుత్ వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఈ నరేష్ అన్నారు. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందికి అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం అవగాహనతోపాటు శిక్షణ తరగతులు ప్రారంభించారు. కరెంట్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈ సునీత, తొర్రూర్ డీఈ మధుసూదన్, ఏడీఈ లోక్‌నాథ్‌రెడ్డి,ఏఈలు, సబ్‌ఇంజనీర్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

తొర్రూరు రూరల్: మండలంలోని కర్కాల గ్రామంలో అనారోగ్యంతో మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు వడ్లకొండ భద్రయ్య (95) మంగళవారం మృతి చెందాడు. దీంతో కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ్మెన విశ్వేశ్వర్ రావు, ఓమ భిక్షపతి, బందు మహేందర్, ఘనపురం లక్ష్మయ్య భద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

కురవి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన దీపక్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, బాదావత్ రామునాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు సీతారామిరెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హమాలీ సంఘాలకు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుమేర్‌చంద్‌జైన్, బత్తుల శ్రీనివాస్‌యాదవ్, శీలం శ్రీనివాస్, మాదా శ్రీనివాస్, తారాచంద్, ఖాదర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.